నడికుడలో ఎమ్మెల్యేతో కలిసి నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

ప్రతి ఇంటికీ పథకాలు అందించాం

■ ఈ ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దే ■ సంజయ్‌ను ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలి ■ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, నవంబర్ 22: సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం బీఆర్ఎస్ సర్కార్‌దేనని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం ముత్యంపేట, నడికుడ, సాతారం, మల్లాపూర్ గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, గౌడ శెట్టి కుల సంఘాలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో సంజయ్‌ను ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, సర్పంచులు బొడ్డు సుమలత, భూక్యా రుక్మ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఎన్నికల విధులపై శిక్షణ

కోరుట్ల, నవంబర్ 22: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో బుధవారం కోరుట్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికల విధులు నిర్వహించే పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ ఓటింగ్ సమయంలో అనుసరించాల్సిన విధి, విధానాలు, వీవీ ప్యాట్‌ల వినియోగం ఇతర అంశాలపై శిక్షణ అందించారు. ఇక్కడ మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల అధికారులు ఉన్నారు.

ఆర్ఎంపీపై కేసు నమోదు

కోరుట్ల, నవంబర్ 22: పట్టణంలోని హజీపురా కాలనీకి చెందిన ఆర్ఎంపీ బారీ ఖాన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హజీపురా కాలనీకి చెందిన ఓ మహిళ ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్ఎంపీ వద్దకు వెళ్లింది. చికిత్స చేసే క్రమంలో ఆర్ఎంపీ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

నేను లోకల్..

ఎప్పుడైనా ఇక్కడే ఉంటా.. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు టూరిస్టులు

■ వారి మాటలు నమ్మవద్దు
■ నాకు సేవ చేసే అవకాశం ఇవ్వండి
■ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
■ కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
■ పార్టీలో పలువురి చేరిక

కోరుట్ల : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి : పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, నవంబర్ 22: 'నేను మీ బిడ్డను.. ఇక్కడే పుట్టా.. మీ మధ్యలో పెరిగా.. మీకు సేవ చేసే అవకాశం కల్పించండి..' అని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు టూరిస్ట్‌లని, కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని విమర్శించారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో పద్మశాలీ సంఘం నాయకుడు తాటికొండ ప్రవీణ్‌కుమార్ బర్త్‌డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తన తండ్రి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్‌రమణతో కలిసి సంజయ్ పాల్గొని మాట్లాడారు. కరోనా కష్టకాలంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాంమని, కనీసం పలుకరించేందుకు కూడా ఏ ఒక్క నాయకుడు రాలేదని, ఇప్పుడు ఎలక్షన్ టైంలో వచ్చి కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మాట లు నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్‌లోకల్ అని, ఐదేండ్లకోసారి కనిపిస్తారని చెప్పారు. పద్మశాలీలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిపించిన మీ రుణం తీర్చుకోలేనిదని, నాన్న అడుగుజాడల్లో నడిచి మీకు తలలో నాలుకలా ఉంటానని చెప్పారు. అనంతరం పద్మశాలీ సం ఘం నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సంజయ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. సమావేశంలో నాయకులు సాంబారి ప్రభాకర్, గుంటుక సాంబమూర్తి, బాలె నర్స య్య, గుంటుక ప్రకాశ్, వాసం భూమనందం, గుడ్ల మనోహర్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్ పాల్గొన్నారు.

ముత్యంపేట గ్రామానికి చెందిన పలువురి చేరిక

మెట్‌పల్లి, నవంబర్ 22: ముత్యంపేట గ్రామానికి చెందిన గౌరిశెట్టి, రజక, గౌడ, యాదవ, గంగపుత్ర సంఘాలకు చెందిన సభ్యులు, ఎస్ఎస్‌వైకి చెందిన సభ్యులు, కేశవాపూర్ గ్రామానికి చెందిన మాల, మాదిగ సంఘాలకు చెందిన పలువురు సభ్యులు బుధవారం మెట్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలను కప్పి సంజయ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, తన గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని, అండగా ఉండి సేవ చేస్తానన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన యువకులు, మహిళలు, వివిధ కుల సంఘాల సభ్యులను అభినందించారు.

గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

మెట్‌పల్లి పట్టణంలోని వెంకటేశ్‌రెడ్డి గార్డెన్స్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును ఆదరించి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, అదే ఆదరణ తనపై కూడా చూపించి ఎమ్మెల్యేగా దీవించండని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలబెడతానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, గత కాంగ్రెస్ పాలకులు ఏ నాడు గీత కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ కుల వృత్తులకు ప్రాధాన్యత కల్పించారని, గీత కార్మికుల కోసం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, హైదరాబాద్‌లో నీరా కేంద్రాల ఏర్పాటు, జీవనోపాధి కోసం ఈత, తాటి చెట్ల పెంపకం కోసం స్థలాలు, మొక్కల పంపిణీ, పింఛన్ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, మెట్‌పల్లి పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఆనంద్‌గౌడ్, చెట్లపల్లి నరేందర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల పట్టణ, మండలాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచార హోరు

గ్రామాల్లో దూసుకుపోతున్న కారు

పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మెట్‌పల్లి: వృద్ధురాలికి ఈవీఎంలో ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న సరోజన

కోరుట్ల: భీమునిదుబ్బ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి, నవంబర్ 22: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆయన తల్లి సరోజన స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలి సి 5వ వార్డులో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వృద్ధులను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తమ కొడుకు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట మున్సిపల్ కౌన్సిలర్లు లంక గంగాధర్, ఉజగిరి లక్ష్మి, నాయకులు ఆకుల లక్ష్మి, గజం లక్ష్మి, జరుపుల భారతి, రాయల్‌తోపాటు పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 22: పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మ్యానిఫెస్టో అందజేసి మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టబో యే సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే స్థానిక నాయకుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు ఆడెపు కమల మధు, లోకిని వెంకి, యాటం పద్మ, నాయకులు చిత్తారి ఆనంద్, నగేశ్ ఉన్నారు.

మల్లాపూర్, నవంబర్ 22: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 22 : అయిలాపూర్, సంగెం గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దీప్తి, సోదరి సమత స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ,

కోరుట్ల రూరల్: అయిలాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి, సోదరి

మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సహకార సంఘ అధ్యక్షుడు చింతకుంట సాయిరెడ్డి, సర్పంచులు పిడుగు రాధ, చెప్పాల నర్సయ్య, ఎంపీటీసీ బోడ గంగాధర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నత్తి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండి రమేశ్, సుధవేణి భూమయ్య, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 22: వెల్లుల్ల, బండలింగాపూర్, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, మేడిపల్లి, జగ్గసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, వేంపేట, కొండ్రికర్ల, కోనరావుపేట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, సర్పంచులు బద్దం శేఖర్‌రెడ్డి, పీసు తిరుపతి రెడ్డి, ఆకుల రాజారెడ్డి, నాయకులు చౌట్‌పల్లి అంజయ్య, తుమ్మల రాజారెడ్డి, గంగుల బలరామ్మూర్తి, ముత్యాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.